మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 147 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | బుధవారం 21 మే 2025 | వెల : 2-00

## ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌కు ప్రమోషన్



- పాకిస్థాన్‌లో కీలక పరిణామం..
- పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిం మునీర్‌కు పదోన్నతి
- ఫీల్డ్ మార్షల్‌గా ప్రమోషన్ ఇచ్చిన పాక్ ప్రభుత్వం
- దేశంలోనే అత్యున్నత సైనిక హోదాగా గుర్తింపు
- ప్రధాని షెహబాజ్ షరీఫ్ కేబినెట్ సమావేశంలో ఆమోదం
- భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ పరిణామం

## విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలి

- సుప్రీంకోర్టులో వక్ఫ్ చట్టంపై విచారణ
- మధ్యంతర ఉత్తర్వులపై కేంద్రం కీలక సూచన
- వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంలో విచారణ
- మధ్యంతర ఉత్తర్వులు మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరిన కేంద్రం
- కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు
- కేంద్రం వాదనను వ్యతిరేకించిన పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కపిల్ సిబల్, మనుసింఘ్వీ






### ఏపీలో విద్యాసంస్కరణలపై
## దేశ వ్యాప్తంగా చర్చ

**ఈనాటి షైనింగ్ స్టార్లే ఏపీ విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లు**

**ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం**

**వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ స్కూళ్ల ఉత్తమ విద్యార్థులతో యాడ్స్ చేస్తాం : మంత్రి నారా లోకేశ్**

స్వర్ణసాగరం అమరావతి

ఏపీలో విద్యాసంస్కరణలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈనాటి షైనింగ్ స్టార్లే ఏపీ విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ స్కూళ్ల ఉత్తమ విద్యార్థులతో యాడ్స్ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. కష్టపడి పనిచేయడంలో చంద్రబాబుని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. షైనింగ్ స్టార్స్ పేరుతో ఉత్తమ - మిగతా 3లో




- ఏపీఐఐసీకి 615 ఎకరాల కేటాయింపు.. ఏపీ కేబినెట్ నిర్ణయం
- సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్‌ఆమోదం
- త్వరలోనే విద్యుత్ ఇంధన వనరుల కేంద్రంగా మారనున్న అనంతపురం
- డైకిన్ ఏసీ తయారీ సంస్థకు శ్రీసిటీలో విస్తరణకుఅనుమతి
- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏలూరు వద్ద ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం
- మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ

స్వర్ణసాగరం అమరావతి:

రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన వార్షిక కేలెండర్‌ను వీలైనంత త్వరగా విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామో చెబితే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వసనీయత మరింత పెరుగుతుందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా 'తల్లికి వందనం' కింద ఒకే విడతలో తల్లుల ఖాతాలో నిధులు జమ చేసి తీరతామని స్పష్టం చేశారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో మద్యం స్కాం, తల్లికి వందనం, ప్రభుత్వ పథకాలపై చర్చ జరిగింది. ప్రస్తుత ఆర్థిక దుస్థితిలో ఒకేసారి రూ.10 వేల కోట్లుపైచిలుకు నిధులివ్వడం అంటే ఖజానాపై భారీగా భారం పడుతుందని.. ఒకే విడతలో తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పాఠశాలలు పునః ప్రారంభించేలోగా ఈ నిధులిచ్చి తీరాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై మంత్రులు వినూత్నంగా ఆలోచించాలని, ఈ దిశగా మరింత శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. పింఛన్ల పంపిణీ సమయంలోను, ఇటీవల మత్స్యకారులకు భృతి అందజేసే సమయంలోనూ నేరుగా తాను లబ్ధిదారులను కలిసి వారితో సంభాషించానని.. అదే విధంగా మంత్రులూ జనంలోకి వెళ్లాలన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఇప్పటికే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని.. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఉచిత సిలిండర్లకు సంబంధించిన డబ్బులు వారి ఖాతాల్లో పడ్డాయో లేదో ఎంత మంది మంత్రులు తెలుసుకున్నారని సీఎం ప్రశ్నించారు. మంత్రులెవ్వరూ సమాధానం ఇవ్వకపోవడంతో.. ప్రతి ఒక్కరూ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి డబ్బులు అందిందీ లేనిదీ తెలుసుకుని.. వారు ఉచితంగా అందుకున్న సిలిండర్‌పై టీ పెట్టించుకుని తాగి రావాలని ఆయన సూచించారు. మిగిలిన పథకాల విషయంలోనూ వినూత్నంగా ఆలోచించి, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

**శ్రీశైలం ఆలయ విస్తరణపై దృష్టి**

శ్రీశైలం ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఆలయ విస్తరణకు అటవీశాఖపరంగా ఉన్న అడ్డంకులను తొలిగించడానికి.. రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలన్నారు. సంవత్సరానికి రూ.250 కోట్ల ఆదాయంతో రాష్ట్రంలో రెండో అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం ఉందని, దీనిని మరింత అభివృద్ధి చేస్తే ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. టెంపుల్ టూరిజంలో భాగంగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేస్తే ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు.

**5 లక్షల మందితో యోగా దినోత్సవం**

యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలని మం త్రులకు సీఎం సూచించారు. 5 లక్షల మందితో దీనిని నిర్వహించాలని తెలిపారు.

- మిగతా 3లో

### 'డీడీ నెక్స్ట్ లెవల్ చిత్రం'పై
## చట్టపరమైన చర్యలు



- టీటీడీ పాలకమండలి నిర్ణయం
- నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం
- సోషల్ మీడియాలో వివరాలు వెల్లడించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసిన సినిమా బృందంపై చర్యలకు ఆమోదం
- తిరుమల కొండల్లో పచ్చదనం 80 శాతానికి పెంపు
- స్విమ్స్‌కు అదనపు చేయూత ఇవ్వాలని నిర్ణయం

స్వర్ణసాగరం తిరుపతి

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఈ ఉదయం జరిగిన సమావేశంలో భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, వైద్య సేవలు, భద్రతాంశాలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా, శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా - మిగతా 3లో



**ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోంది**

- బలోచిస్థాన్'పై సీఎం హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు..
- 'బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీగా ఖనిజ సంపద ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది.
- దశాబ్దాల తరబడి ఆ ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ దోపిడీ ఎక్కువైంది.

### మనకూ టైం వస్తుంది..
## వాళ్లకు సినిమా చూపిస్తాం

- మనం అన్నీచేసి 30శాతం పనులు చేశాం
- రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా అభివృద్ధి పనులు కేవలం వైయస్సార్‌సీపీ హయాంలోనే జరిగాయి
- ఈరోజు ఇవన్నీ నాశనం అయిపోతున్నాయి
- వ్యవస్థలను చంద్రబాబు నాశనం చేస్తున్నాడు
- ప్రజలను వెన్నుపోటు పొడిచాడు
- ఎవరూ ప్రశ్నించకూడదని భయానక పరిస్థితులను తీసుకు వచ్చాడు
- రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడు
- న్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం



స్వర్ణసాగరం తాడేపల్లి

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. "కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు. కేసులకు, జైళ్లకూ భయపడకూడదు. అలా అయితేనే రాజకీయాలు చేయగలం. తెగువ, ధైర్యం ఉంటేనే రాజకీయాలు చేయగలం. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి:" అంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో మంగళవారం వైఎస్ జగన్ భేటీ అయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులతో సమావేశమైన వైఎస్ జగన్.. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. "మన హయాంలో ఈ తరహా రాజకీయాలు చేయలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం స్వీప్ చేశాం. తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీకి 18, మనకు 16. టీడీపీ వాళ్లని లాక్కుందామని ఎమ్మెల్యే - మిగతా 3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/1906



# నా భర్త డీఎంకే లీడర్ల దగ్గరకు నన్ను పంపిస్తున్నాడు



**చెన్నై :** తమిళనాడుకు చెందిన ఒక మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది. రాజకీయా నేతలతో గడపాలని తన భర్త ఒత్తిడి చేస్తున్నాడని, 20 ఏళ్ల అమ్మాయిలను రాజకీయ నాయకుల వద్దకు పంపడమే అతని పని అంటూ సంచలన ఆరోపణలు చేసింది. ప్రస్తుతం తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ యూత్ వింగ్ డిప్యూటీ సెక్రటరీగా ఉన్న దేవసేయల్ అనే వ్యక్తి భార్య ఈ ఆరోపణలు చేసింది. 40 ఏళ్ల దేవసేయల్.. తనను రాజకీయ నేతలతో గడపాలని హింసిస్తున్నాడని, తాను ఎవరిని చూపిస్తే వారితో గడపాలని టార్చర్ చేస్తున్నాడంటూ ఆరోపించింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. తనను ముక్కలుగా నరుకుతానని బెదిరిస్తున్నట్లు ఆమె పేర్కొంది. ఈ మహిళ చేసిన ఆరోపణలతో ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో ప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీ నేతలు ఈ ఆరోపణలపై స్పందించి.. అధికార పక్షంపై విమర్శలు గుప్పించారు.అరక్కోణం జిల్లాకు చెందిన 20 ఏళ్ల కళాశాల విద్యార్థిని అయిన ఆ మహిళ, డీఎంకే యువజన విభాగం డిప్యూటీ సెక్రటరీ అని చెప్పుకునే దేవసేయల్ అనే తన భర్త ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే తన కుటుంబ సభ్యులను కాల్చి చంపుతానని బెదిరించాడని కూడా చెప్పింది. ఆమె మాట్లాడుతూ.. "కాలేజీకి వెళ్లే దారిలో అతను నాపై దాడి చేశాడు. నన్ను గాయపరిచాడు, నా ఫోన్‌ను పగలగొట్టాడు. నువ్వు ఫిర్యాదు చేస్తే ఏమీ జరగదు, పోలీసులు నాకు మద్దతు ఇస్తారు అని బెదిరించాడు. అతని కారణంగానే నేను విషం తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాను" అని ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే పార్టీకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొంది. "20 ఏళ్ల అమ్మాయిలను రాజకీయ నాయకులతో పడుకోబెట్టడమే అతని పని. అతనిపై ఎప్పుడూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నేను ఫిర్యాదు చేస్తానని చెబితే, నన్ను ముక్కలు ముక్కలుగా నరికివేస్తానని బెదిరించాడు. కారులో నన్ను హింసించి, అతను చూపించిన వ్యక్తులతో పడుకోమని చెప్పాడు. అతని బెదిరింపులతో నేను నా ఇంటిని బయటికి రాలేకపోతున్నాను. దాంతో పరీక్షలకు హాజరు కాలేకపోయాను" అని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.

# ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోంది



గువాహటి: పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్స్ స్థితిగతులపై అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. కల్లోలిత బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో అపారమైన ఖనిజ సంపద ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఆ ప్రాంతం అభివృద్ధి చెందలేదన్నారు. ఈ క్రమంలోనే బలోచిస్థాన్ ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోందని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పేర్కొన్నారు. ఈ మేరకు హిమంత తన 'ఎక్స్' ఖాతాలో ట్వీట్ చేశారు.

"బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీగా ఖనిజ సంపద ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది. దశాబ్దాల తరబడి ఆ ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ దోపిడీ ఎక్కువైంది. పాకిస్థాన్‌లోని మొత్తం ఖనిజ సంపదలో 80 శాతానికిపైగా బలోచిస్థాన్‌లోనే ఉండగా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అక్కడ భారీగా రాగి- బంగారు నిక్షేపాలు కూడా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించని సుమారు 5.9 బిలియన్ టన్నుల ఖనిజం, 41.5 మిలియన్ ఔన్సుల బంగారం, 35 మిలియన్ టన్నుల రాగి కూడా ఉంది" అని హిమంత తెలిపారు.

ఇదిలా ఉంటే.. బలోచిస్థాన్‌లో సుయ్ గ్యాస్ నిక్షేపాలు ఉన్నట్లు 1952లో కనుగొనగా.. 2020 నాటికి పాకిస్థాన్‌కు సుమారుగా 56శాతం సహజ వాయువును అందిస్తోందని హిమంత బిశ్వశర్మ చెప్పుకొచ్చారు. బలోచిస్థాన్‌లోని గ్వదర్ ఓడరేవు 770 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని కలిగి ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, ప్రాథమిక మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవన్నారు. ప్రభుత్వ రంగ ఉపాధిలో బలోచిస్థాన్ ప్రావిన్స్ వాటా కూడా తక్కువగా ఉందని పేర్కొన్నారు. ప్రజలు సమృద్ధిగా వనరులు ఉన్న ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని వివరించారు. బలోచిస్థాన్‌లో వనరుల కొరత లేదు కానీ.. పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ దోపిడీ అధికంగా ఉందని హిమంత ఆరోపించారు. కాగా.. పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పాక్ ప్రభుత్వ తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు.

## ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌కు ప్రమోషన్



భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ పాకిస్థాన్‌లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిం మునీర్‌కు ఆ దేశ ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. దేశంలోనే అత్యున్నత సైనిక హోదా అయిన 'ఫీల్డ్ మార్షల్' గౌరవాన్ని ఆయనకు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో జనరల్ ఆసిం మునీర్‌ను 'ఫీల్డ్ మార్షల్'గా నియమించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ పదోన్నతి ద్వారా ఆసిం మునీర్ పాకిస్థాన్ సైనిక చరిత్రలో అత్యున్నత హోదాను అలంకరించిన కొద్దిమంది అధికారుల జాబితాలో స్థానం సంపాదించారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్న నేపథ్యంలో, పాకిస్థాన్ తన సైన్యాధిపతికి ఇలాంటి ఉన్నతస్థాయి పదోన్నతి కల్పించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, అంతర్గత భద్రతా సవాళ్ల నేపథ్యంలో సైన్యం పాత్ర కీలకంగా మారిన సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండ చరియలు..
# చిక్కుకుపోయిన వందలాది యాత్రికులు



**ఇంటర్నెట్‌డెస్క్:** ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్-మానసరోవర్ యాత్ర మార్గంలో అవి విరిగిపడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితో పాటు స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం సహాయకచర్యలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని సూచించారు ఐదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్- మానస సరోవర్ యాత్రను ఈ ఏడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాలశాఖ తెలిపింది. '50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ నుంచి, 10 బృందాలు సిక్కిం నాథులా పాస్ నుంచి ఈ యాత్రకు తరలి వెళ్తాయి' అని వెల్లడించింది. యాత్ర కోసం దరఖాస్తులను %ఎఎ.స్త్రశీజ.ఱఅ%లో సమర్పించవచ్చని, కంప్యూటర్ జనరేటెడ్ విధానం ఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది.

కొవిడ్ కారణంగా కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు యాత్ర 2020లో ఆగిపోయింది. ఆ తర్వాత గల్వాన్ ఘర్షణల కారణంగా భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. గతేడాది రష్యాలో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెటచ్చే చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే కైలాస్- మానస సరోవర్ యాత్రను తిరిగి ప్రారంభిస్తున్నారు. సాక్షాత్తూ పరమశివుడు నివాసముంటాడని విశ్వసించే చోటు కైలాస పర్వతం బ్రహ్మ ముహూర్తంలో దేవతలు స్నానమాచరించే ప్రాంతంగా విశ్వసించే మానస సరోవరం సరస్సు అక్కడికి చేరువలోనే ఉంటుంది. టిబెట్‌లోని ఈ రెండు సుమనోహర పుణ్యక్షేత్రాలు హిందువులతో పాటు జైనులు, బౌద్ధులకూ అత్యంత పవిత్రమైనవి. ఏటా ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కైలాస-మానస సరోవర యాత్రలో పాల్గొంటారు.

# విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలి



వక్ఫ్ చట్టం 1995లోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయదలచుకుంటే, వాటిని కేవలం మూడు కీలక అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. గతంలో ఈ కేసును విచారించిన ధర్మాసనం గుర్తించిన మూడు అంశాలకే ప్రస్తుత విచారణను కూడా పరిమితం చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ మూడు అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ సమాధానాలను, అఫిడవిట్‌ను దాఖలు చేసిందని ఆయన గుర్తుచేశారు. అయితే, పిటిషనర్లు తాజాగా దాఖలు చేసిన లిఖితపూర్వక సమర్పణల్లో మరిన్ని కొత్త అంశాలను లేవనెత్తుతున్నారని, ప్రస్తుతానికి విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలని ఆయన అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ వాదనలను పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ... సొలిసిటర్ జనరల్ చేసిన విజ్ఞప్తిని అంగీకరించలేదు. విచారణ పరిధిని కుదించవద్దని వారు కోరారు. గతంలో ఏప్రిల్ 17న జరిగిన విచారణ సందర్భంగా బై-యూజర్ సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అదేవిధంగా, వక్ఫ్ బోర్డులలో ఎటువంటి కొత్త నియామకాలు చేపట్టబోమని కూడా అప్పట్లో కేంద్రం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించిన మూడు అంశాల్లో మొదటిది, వక్ఫ్ బై యూజర్ లేదా వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారానికి సంబంధించినది. ఇక రెండో అంశం, రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లిం వర్గాలు వ్యతిరేకించడం. మూడోది, వక్ఫ్ ఆస్తుల సర్వే బాధ్యతను సర్వే కమిషనర్ నుంచి జిల్లా కలెక్టర్‌కు బదిలీ చేసే నిబంధనపై వ్యక్తమవుతున్న అభ్యంతరాలు.

## పాకిస్తాన్‌లో ఘంటసాలసాంగ్

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ లో ఓ ప్రాచీన ఆలయంలో మన ఘంటసాల వెంకటేశ్వరరావు ఆలపించిన పాట వినిపించడం తెలుగు రాష్ట్రాల్లో వైరల్ అవుతోంది. గూఢచర్యం ఆరోపణలతో అరెస్టైన భారతీయ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గతంలో షూట్ చేసిన ఓ వీడియో ద్వారా ఈ ఆసక్తికర దృశ్యం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియో యూట్యూబ్ లో చక్కర్లు కొడుతోంది. సంబరంగా షేర్ చేసుకుని మరీ చూస్తున్నారు సంగీత ప్రియులు. హర్యానాలోని హిసర్ కి చెందిన 33 ఏళ్ళ జ్యోతి మల్హోత్రాకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెల్ విత్ జ్యో పేరుతో వీడియోస్ చేస్తుంటుంది. ట్రావెల్ విత్ జ్యో పేరుతో యూట్యూబ్ చానెల్ ఉంది. పహల్గాం దాడి జరగడానికి రెండు నెలల ముందు ఆమె కటాస్ రాజ్ గుడిలో ఓ వీడియో షూట్ చేసింది. అక్కడ శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలున్నాయి. జ్యోతి ఆంజనేయుడి ఆలయంలోకి వెళ్లగానే అక్కడ తెలుగు పాట వినిపించంది. ప్రఖ్యాత గాయకుడు ఘంటసాల పాడిన భూకైలాస్ శినమాలో రాముని అవతారం పాట అది. రాముని అవతారం రఘుకుల సోముని అవతారం అంటూ ఆంజనేయుడి ఆలయంలో కూర్చుని ఓవ్యక్తి పాడుతున్న వీడియోని షూట్ చేసింది జ్యోతి. 50 నిముషాల 52 సెకెన్లు ఉన్న ఈ ట్రావెల్ వీడియోలో 6 నిముషాల 50 సెకెన్ల దగ్గర తెలుగు పాట మీరు వినొచ్చు. పాకిస్థాన్ కోసం గూఢచారిగా మారిందన్న ఆరోపణలతో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అరెస్ట్ చేశారు. ఢిల్లీలో పాక్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో ఆమె పాకిస్తాన్ కోసం గూఢచారిగా పని చేయటం ప్రారంభించిందనే ఆరోపణలున్నాయి. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనకు రెండు నెలల ముందు జ్యోతి పహల్గాం వెళ్లి వీడియోస్ తీసినట్టు సమాచారం. ఆ సమాచారాన్ని పాకిస్థాన్ ఏజెంట్లకు చేరవేసిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దాడి జరగడానికి జ్యోతి పంపిన వీడియో కూడా కారణం కావొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఆపరేషన్ సిందూర్ తర్వాత నెలకొన్ని ఉద్రిక్తతక సమయంలోనూ ఆమె ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలో అధికారి డానిష్ తో టచ్ లో ఉన్నట్టు నిర్ధారణ అయింది. కేవలం పాకిస్థాన్ లో మాత్రమే కాదు.. జ్యోతి పలుమార్లు పాకిస్థాన్ లో పర్యటించింది, ఓసారి చైనా కూడా వెళ్లొచ్చినట్టు పోలీసులు వెల్లడించారు.దేశానికి సంబంధించిన సున్నితమైన విషయాలు పాకిస్తాన్‌కు చేరవేసినట్టు సమాచారం. ఈ సందర్భంగా ఆమె సోషల్ మీడియా అకౌంట్స్ పై నెటిజన్లకు ఫోకస్ పెరిగింది. ఇందులో బాగంగా వీడియోస్ లో ఈ తెలుగు పాట వెలుగుచూసింది. పరాయిదేశంలో అందులోనూ పాకిస్థాన్ లో ఆలయంలో ఘంటసాల పాట వినిపించడం తెలుగువారిని ఆనందంలో ముంచెత్తుతోంది.

## 7 నెలలు.. 25 పెళ్లిళ్లు...
## భోపాల్‌లో పెళ్లి ముఠా


**జైపూర్ :** ఓ మహిళ కేవలం 7 నెలల్లోనే ఏకంగా 25 మందిని పెళ్లి చేసుకుంది. వామ్మో అంత మందిని ఎందుకు చేసుకుంది అని మీకు డౌట్ రావొచ్చు. ఆ పెళ్లిళ్ల వెనుక పెద్ద స్కామ్ ఉంది. అదేంటో తెలిస్తే.. పెళ్లి కానివారికి పెళ్లి సంబంధం వచ్చిందంటేనే గుండెలు జారిపోతాయ్. వయసు పైబడుతున్నా ఇంకా పెళ్లి కాని యువకులను టార్గెట్ చేసి, పెళ్లి చేసుకుని విలువైన వస్తువులతో ఉడాయిస్తున్న మహిళను రాజస్థాన్ పోలీసులు అరెస్టు చేశారు.భోపాల్‌లో సవాయ్ మాధోపూర్ పోలీసులు ఆ మహిళను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆ మహిళ కేవలం 7 నెలల వ్యవధిలోనే 25 మంది యువకులను పెళ్లి చేసుకొని మోసం చేసినట్లు బయటపడింది. అయితే ఈ స్కామ్‌లో ఆ మహిళ ఒక్కతే కాదు.. ఆమె వెనుక పెద్ద గ్యాంగే ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌కు చెందిన అనురాధ పాశ్వాన్ (23) గతంలో ఓ ఆసుపత్రిలో పనిచేసింది. భర్తతో గొడవల కారణంగా విడాకులు తీసుకున్న అనురాధ.. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌కు మకాం మార్చింది. భోపాల్‌లో నివసిస్తూ ఓ పెళ్లిళ్ల ముఠాతో చేతులు కలిపింది. పెళ్లి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న యువకులను ఈ ముఠా సభ్యులు లక్ష్యంగా చేసుకునేవారు. ఒక మంచి పెళ్లి సంబంధం ఉందని చెప్పి అనురాధ ఫొటో చూపించేవారు. ఆ తర్వాత చట్టబద్ధంగా వివాహం జరిపించి, పెళ్లి చేసినందుకు భారీగా కమీషన్ తీసుకునేవారు.అనురాధ కొద్దిరోజులు అత్తారింట్లో ఉండి, వీలు చిక్కగానే బంగారం, నగదు, ఎలక్ట్రానిక్ వస్తువులతో రాత్రికి రాత్రే ఉడాయించేది. ఇలా వివిధ రాష్ట్రాల్లో 7 నెలల్లో 25 మందిని మోసం చేసింది. సవాయ్ మాధోపూర్‌కు చెందిన విష్ణు శర్మ అనే వ్యక్తి మే 3న ఇచ్చిన ఫిర్యాదుతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. సునీత, పప్పు మీనా అనే ఇద్దరు ఏజెంట్లకు రూ.2 లక్షలు చెల్లించి అనురాధతో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నానని, ఏప్రిల్ 20న స్థానిక కోర్టులో వివాహం చేసుకున్నానని విష్ణు శర్మ చెప్పాడు. అయితే ఇంట్లోని విలువైన వస్తువులతో అనురాధ మే 2న పారిపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సినీ ఫక్కీలో ఓ కానిస్టేబుల్‌ను పెళ్లికొడుకుగా పంపారు. ఏజెంట్‌తో సంప్రదింపులు జరపగా.. అనురాధ ఫొటో పంపించాడు. డైరెక్ట్‌గా కలిసి మాట్లాడాలని చిరునామా తీసుకున్న కానిస్టేబుల్.. ఆ వివరాలను ఉన్నతాధికారులకు అందించాడు. దీంతో పోలీసులు రెయిడ్ చేసి అనురాధను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాలో రోష్ని, రఘుబీర్, గోలు, మజ్‌బూత్ సింగ్ యాదవ్, అర్జున్ అనే మరికొందరు నిందితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పదవికాలం మరోసారి పొడిగింపు



**ఢిల్లీ:** ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ తపన్ కుమార్ డేకా పదవీకాలం మరోసారి పొడిగించారు. ఆయన పదవీకాలాన్ని మరో ఏడాది వరకు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి ఉత్వర్తులు కూడా జారీ చేసింది. ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన కేసులను సమర్థంగా పరిష్కరించిన తపన్ కుమార్ పదవీకాలం గతేడాది పొడిగించారు. తాజాగా మరోసారి పొడిగించారు. జూన్ 2026 లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. హిమాచల్ ప్రదేశ్ కేడర్‌కు చెందిన డేకా 1988 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన గతంలో రెండు దశాబ్దాల పాటు ఐబీ ఆపరేషన్స్ విభాగానికి అధిపతిగా వ్యవహరించారు. 2008 ముంబయి 26/11 ఉగ్రదాడి సమయంలో కౌంటర్ ఆపరేషన్‌కు బాధ్యత వహించారు.

## 'ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వండి': ఎంపీ ట్వీట్




బెంగళూరులో ఆదివారం (మే 18) ఉదయం 8:30 గంటల నుంచి సోమవారం (మే 19) ఉదయం 8:30 గంటల మధ్య 24 గంటల వ్యవధిలో 105.5 మి.మీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షం నగరాన్ని అస్తవ్యస్తం చేసింది. ప్రయాణం ఇబ్బందిగా మారింది, ఆఫీసులకు వెళ్లలేక ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో బెంగళూరులోని అన్ని కంపెనీలు రెండు రోజులు వర్క్ ఫ్రమ్ సదుపాయం అందించాలని బీజేపీ ఎంపీ పీసీ మోహన్ ట్వీట్ చేశారు. భారీ వర్షాల కారణంగా.. కాగ్నిజెంట్ కంపెనీ ఈరోజు (మే 20) తన ఉద్యోగులను వర్క్ ఫ్రమ్ హోమ్ చేయమని చెప్పింది. అమెరికాకు చెందిన ఈ కంపెనీ.. బెంగళూరులో 40,000 మంది ఉద్యోగులను నియమించింది. ఇన్ఫోసిస్ ఇప్పటికే మూడు రోజుల వర్క్ ఫ్రమ్ ఆఫీస్ విధానాన్ని అనుసరిస్తోంది. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టెక్ కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. భారీ వర్షం కారణంగా, సిల్క్ బోర్డ్.. రూపేన అగ్రహార మధ్య హోసూర్ రోడ్డును బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు ఈరోజు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు తాత్కాలికంగా మూసివేశారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/1906



# 'డీడీ నెక్స్ట్ లెవల్ చిత్రం'పై చట్టపరమైన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

వ్యవహరించిన 'డీడీ నెక్స్ట్ లెవల్' చిత్రబృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ వివరాలను బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

**పచ్చదనం పెంపునకు పెద్దపీట**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో పచ్చదనాన్ని మరింతగా పెంచాలని టీటీడీ నిర్ణయించింది. ప్రస్తుతం 68.14 శాతంగా ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ సహకారంతో 80 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత దశలవారీగా నిధులు విడుదల చేయనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.74 కోట్లు, 2026-27లో రూ.1.13 కోట్లు, 2027-28లో రూ.1.13 కోట్లను అటవీశాఖకు అందజేయాలని నిర్ణయించింది.

**ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్**

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వేంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, నాగాలాపురం వేదనారాయణస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాల సమగ్రాభివృద్ధికి బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) రూపొందించాలని బోర్డు తీర్మానించింది. ఇందుకోసం ఆర్కిటెక్ట్‌ల నుంచి సాంకేతిక, ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించనుంది.

**విశ్రాంతి భవనాల పేర్ల మార్పు, క్యాంటీన్ల లైసెన్స్ ఫీజు**

తిరుమలలోని విశ్రాంతి భవనాల పేర్ల మార్పు విషయంలో స్పందించని ఇద్దరు దాతలకు చెందిన గృహాల పేర్లను టీటీడీయే మార్చాలని నిర్ణయం తీసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్ నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే, తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్సు ఫీజును నిర్ణయించే అంశానికి ఆమోదం తెలిపారు. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరున్న సంస్థలకు ఈ క్యాంటీన్లను



అప్పగించాలని నిర్ణయించారు.

**స్విమ్స్‌కు అదనపు చేయూత**

రాయలసీమ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఆర్థిక సహాయాన్ని పెంచుతూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఏటా అందిస్తున్న రూ.60 కోట్లకు అదనంగా మరో రూ.71 కోట్లు ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. స్విమ్స్‌లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని, 85 శాతం నిర్మాణాలు పూర్తయిన ఆంకాలజీ, పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రి భవనాల మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. శ్రీవారి వైద్య సేవలను కూడా విస్తృతం చేయాలని తీర్మానించారు.

**ఇతర కీలక నిర్ణయాలు**

ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాలను సందర్శించే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఆధ్యాత్మిక, పర్యావరణ, మౌలిక సదుపాయాలను మరింతగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. టీటీడీలో పనిచేస్తున్న అన్యమతస్థులను బదిలీ చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని, అవసరమైతే స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకోవాలని ఆమోదించారు. తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా యాంటీ డ్రోన్ టెక్నాలజీని వినియోగించాలని నిర్ణయించి, తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒంటిమిట్టలో భక్తులకు అన్నదానం సేవలను మరింతగా పెంచాలని తీర్మానించారు. తుళ్లూరు మండలం అనంతవరంలోని టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రూ.10 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

# మనకూ టైం వస్తుంది..
# వాళ్లకు సినిమా చూపిస్తాం

-మొదటిపేజీ తరువాయి

అడిగాడు. కాని, మన పార్టీ ఎమ్మెల్యేను మనం హౌస్ అరెస్ట్ చేయించాం. ప్రజాస్వామ్యంగా అక్కడ ఎన్నిక జరిగేలా చూశాం, కాబట్టే అక్కడ టీడీపీ గెలిచింది. రాష్ట్రంలో కులం, మతం, రాజకీయాలు చూడకుండా, చివరకు టీడీపీ వాళ్ల సమస్యలనూ తీర్చాం. ..జగనన్నకు చెబుదాం నంబర్‌కు ఫోన్ చేస్తే చాలు వెంటనే స్పందించి పరిష్కారం చూపాం. స్పందన కార్యక్రమం ద్వారా కూడా వివక్ష లేకుండా పరిష్కారాలు చూపాం. అత్యధికంగా టీడీపీ వాళ్లకు చెందిన సమస్యలకు పరిష్కారాలు చూపి మంచి పరిపాలన అందించాం. ఇవాళ చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడు" అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. ఆయన మాటల్లోనే..

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీడీపీ పోటీకి పెట్టి, లాగేసుకునే ప్రయత్నంచేస్తోంది

అయినా సరే మెజార్టీ వైయస్సార్‌సీపీ ఉండడంతే ఎన్నికను ఆపుతున్నారు: పోలీసులు వైయస్సార్‌సీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు, టీడీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు సంఖ్యాబలం లేకపోయినా నర్సారావుపేట, కారంపూడిల్లో గెలిచామని ప్రకటించుకున్నారు కుప్పం మొదలుకుని ఎక్కడ చూసినా ఇలాంటి పరిస్థితే రాప్తాడులో రామగిరి ఉప ఎన్నికలో అరాచకాలకు అంతులేదు ప్రజాస్వామ్యంలో ఒక పార్టీ గుర్తుమీద, ఒక పార్టీ బి-ఫాం మీద గెలిచినప్పుడు, సంఖ్యాబలంలేకపోయినా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవాళ్లు అక్రమాలను ప్రోత్సహించడం ఎంతవరకూ సమంజసం పోలీసులను పెట్టి బెదిరిస్తున్నారు యలమంచిలిలో మన వాళు గట్టిగా నిలబడి గెలుపును సాధించుకున్నారు ఏ ప్రభుత్వంపైన అయినా వ్యతిరేక రావాలంటే సమయం పడుతుంది కాని చంద్రబాబుగారి పరిపాలనలో నెలల్లోనే విపరీతమైన వ్యతిరేకత వచ్చింది మనకన్నా ఎక్కువ చేస్తానని చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చాడు జగన్ ఇచ్చేవన్నీ ఇస్తాను, అంతకంటే ఎక్కువ ఇస్తానన్నాడు కాని వాటన్నింటినీ తుంగలో తొక్కాడు కాని, మన ప్రభుత్వంలో ప్రతి కార్యకర్త మనం అమలు చేసిన మేనిఫెస్టోతో ప్రతి ఇంటికీ వెళ్లాడు గడపగడపకూ కార్యక్రమం కింద మూడుసార్లు ప్రతి ఇంటికీ వెళ్లారు: 99శాతం హామీలను అమలు చేసిన పార్టీ భారతదేశ చరిత్రలో వైయస్సార్‌సీపీ మాత్రమే

**మనం చేసిన మంచి ఎక్కడకూ పోదు**

10 శాతం ప్రజలు చంద్రబాబు ఏదో చేస్తారని నమ్మారు

ఇప్పుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు ఫుట్‌బాల్ తన్నినట్టు ఈ ప్రభుత్వాన్ని తంతారు వైఎస్సార్‌సీపీ మాదిరిగా ప్రతి ఇంటికీ వెళ్లే ధైర్యం టీడీపీకి ఉందా? హామీల అమలుపై గట్టిగా నిలదీస్తారనే భయం వారికి ఉంది మాట ఇవ్వడం అంటే వెన్నుపోటు మాత్రమే అని చంద్రబాబుగారు నిరూపించారు పేదవాడి వైద్యం గురించి ఆలోచించే పరిస్థితి లేదు ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేశారు రూ.3600 కోట్లు



పెండింగ్‌లో పెట్టారు ఆరోగ్య ఆసరాను పూర్తిగా ఎత్తివేశారు వైద్యంకోసం అప్పులు పాలు అయ్యే పరిస్థితి ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడంలేదు ప్రభుత్వం రంగంలో వైయస్సార్‌సీపీ తీసుకొచ్చిన కాలేజీలను చంద్రబాబు అమ్మేయడానికి ప్రయత్నిస్తున్నాడు:

**మనకూ టైం వస్తుంది.. వాళ్లకు సినిమా చూపిస్తాం**

కొత్తగా మూడు పోర్టులు నిర్మాణం ప్రారంభించాం శ్రీకాకుళంలో మూలపేట పోర్టు నిర్మాణాన్ని జోరుగా ముందుకు తీసుకెళ్లాం ఇప్పుడు ఆమూడు పోర్టులను కమీషన్లకోసం అమ్మేసేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టాడు ట్రైబల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథాన నడిపించాం ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీలు, ట్రైబల్ యూనివర్శిటీ, మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రులు పెట్టాం బోగాపురం ఎయిర్‌పోర్టుకు గత చంద్రబాబు హయాంలో అనుమతులు లేవు, భూసేకరణ లేదు మనం అన్నీచేసి 30శాతం పనులు చేశాం రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా అభివృద్ధి పనులు కేవలం వైయస్సార్‌సీపీ హయాంలోనే జరిగాయి ఈరోజు ఇవన్నీ నాశనం అయిపోతున్నాయి వ్యవస్థలను చంద్రబాబు నాశనం చేస్తున్నాడు ప్రజలను వెన్నుపోటు పొడిచాడు ఎవరూ ప్రశ్నించకూడదని భయానక పరిస్థితులను తీసుకు వచ్చాడు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడు ఎవరైనా గొంతు విప్పితే వారిని అణచివేయాలని చూస్తున్నాడు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తప్పుడు కేసులు పెడుతున్నారు తప్పుడు సాక్ష్యాలు, తప్పుడు వాంగ్మూలాలు సృష్టిస్తున్నారు గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదు పార్టీలో చురుగ్గా ఉన్న వ్యక్తులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు ప్రతి కార్యకర్త కష్టాన్నీ చూస్తున్నాను జగన్ 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది కోవిడ్ కారణంగా ఐదేళ్లపాలనలో అనుకున్నంతమేర సరిగ్గా చేయలేకపోయాం ఇవాళ మీ కష్టాలను చూస్తున్నాను రేపు కచ్చితంగా వై?ఎస్సార్‌సీపీకి కార్యకర్తే నంబర్ ఒన్ అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి కొడతానంటే.. కొట్టమనండి కాని, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి కాని, ఆ అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం రిటైర్డ్ అయిన వారినీ లాక్కుని వస్తాం దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం మనకూ టైం వస్తుంది చంద్రబాబు నాటిని విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి చంద్రబాబు దుర్మార్గపు పాలనవల్ల తీవ్రంగా ఇబ్బంది పడ్డవారి కథలు వింటే చాలా ఆవేదన కలుగుతోంది మహిళలను అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతున్నారు ఇలా కేసులు మీదు కేసులు పెడుతన్నారు వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారు దళితుడైన ఎంపీ నందిగం సురేష్ విషయంలోనే ఇలాగే దారుణాలు చేస్తున్నారు సుమారు నెలన్నరకుపైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ కేసుపెట్టి జైల్లో వేశారు తనను, తన కుటుంబ సభ్యులను తిడితే, ఎందుకు తిట్టావన్నందుకు తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు చంద్రబాబు ఇవాళ నాటిన విత్తనం రేపు మహావృక్షం అవుతుందని మరిచిపోవద్దు రాబోయే రోజుల్లో ప్రజల తరఫున గట్టిగా పోరాటాలు చేద్దాం వచ్చేది మన ప్రభుత్వమే మంచి రోజులు కచ్చితంగా వస్తాయి

# సంక్షేమానికి ఓ కేలెండర్

-మొదటిపేజీ తరువాయి

రెవెన్యూపై ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని.. ఇకపై రెవెన్యూ సమస్యలు, పరిష్కారం, పురోగతిపై ప్రతి 3 నెలలకోసారి తనకే నేరుగా నివేదిక ఇవ్వాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ఆదేశించారు.

**లిక్కర్ స్కాం వార్తలపై స్పందించొద్దు**

మద్యం స్కాంపై మంత్రులెవరూ మాట్లాడొద్దని సీఎం ఆదేశించారు. ఈ కుంభకోణం కేసులో సిట్ విచారణకు సంబంధించి గానీ, పత్రికల్లో వచ్చే కథనాలపై గానీ మాట్లాడవద్దని సీఎం ఈ సందర్భంగా స్పష్టమైన ఆదేశాలిచ్చారు. సిట్ విచారణ నిష్పక్షపాతంగా జరుగుతోందన్నారు. ఈ సమయంలో మంత్రులు దానిపై మాట్లాడితే తప్పుడు సంకేతాలు పంపుతుందని, విపక్షంపై కక్ష సాధింపు చర్యగా ప్రజల్లోకి వెళ్తుందని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఇందులో ప్రభుత్వ ప్రమేయం ఉండాల్సిన పని లేదని స్పష్టం చేశారు. తప్పనిసరైతే మంత్రులు కాకుండా.. పార్టీ నేతలతో మద్యం స్కాంపై మాట్లాడించాలని సీఎం సూచించారు.

**రాజకీయంగా వెనుకబడకూడదు!**

రాజకీయంగా కూటమి పార్టీలు వెనుకబడ్డాయనే అభిప్రాయం ప్రజల్లోకి వెళ్లకుండా మంత్రులు జాగ్రత్త వహించాలని సీఎం స్పష్టం చేశారు. వైజాగ్ డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహణలో సరిగా వ్యవహరించలేకపోయామన్నారు. పలు చోట్ల కోరం లేక స్థానిక సంస్థల చైర్మన్లు, వైస్ చైర్మన్ల ఎన్నికలు వాయిదా పడిన ఘటనలు నేతల ప్రణాళిక, సమన్వయలోపాన్ని చాటుతున్నాయన్నారు. ప్రధానితో లోకేశ్ భేటీకి మీడియా, రాజకీయ పక్షాల్లో విస్తృత ప్రచారం లభించిందని మంత్రి జనార్దన్‌రెడ్డి ప్రస్తావించారు..

**కేబినెట్ నిర్ణయాలు ఇవే..**

సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం. త్వరలోనే విద్యుత్ ఇంధన వనరుల కేంద్రంగా మారనున్న అనంతపురం

వివిధ పర్యాటక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం.. టూరిజం పాలసీకి అనుగుణంగానే వీరికి ప్రోత్సాహకాలు

డైకిన్ ఏసీ తయారీ సంస్థకు శ్రీసిటీలో విస్తరణకు అనుమతి

ప్రాజెక్టు వయబిలిటి దృష్టిలో ఉంచుకొని తిరిగి 500 ఎకరాలు కేటాయింపు

అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం. 20 శాతం సీట్లు ఏపీ విద్యార్థులకు కేటాయించేలా రిజర్వేషన్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏలూరు వద్ద ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రాన్ని రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకం కోసం చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం 22ఏ నిషేధ జాబితాలోని ఆస్తుల అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దుతో పాటు ఫీజు మినహాయింపునకు కేబినెట్ ఆమోదం కడప జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ కి 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ సత్యసాయి జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు భూ కేటాయింపు చేసేందుకు ఆమోదం నెల్లూరు జిల్లా ముత్తుకూరులో 615 ఎకరాల భూమి పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఏపీఐఐసీకి ఉచితంగా బదలాయించేందుకు అంగీకారం రాజకీయ కక్షతో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్ నుంచి కొన్ని మండలాలు అన్నమయ్య జిల్లాలో కలిపేందుకు కేబినెట్ ఆమోదం

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రాజక్టు కోసం ఐబీఎం, టీసీఎస్‌లతో ఏపీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలకు కేబినెట్ ఆమోదం

రవాణా వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ తగ్గించేందుకు ఏపీ మోటారు వాహనాల చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం

## ఏపీలో విద్యాసంస్కరణలపై దేశ వ్యాప్తంగా చర్చ

-మొదటిపేజీ తరువాయి

విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం పట్టుదలతో ముందుకు సాగుతామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తల్లిదండ్రులు తలెత్తుకొని తిరిగేలా చేశారని సంతోషం వ్యక్తం చేశారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్య సాధన కోసం కసి, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. అనేక సవాళ్లు ఉన్నప్పటికీ విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నట్టు మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు.

## అధికదరాలకు ఎరువుల అమ్ముతున్న అంగడి సిజ్



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 20**

తిరుపతి ప్రాంతీయ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ శ్రీ కరిముల్ల షరీఫ్ గారి ఆదేశాల మేరకు విజిలెన్స్ బృందం బంగారుపాలెం పట్టణం మెయిన్ రోడ్డు నందు కల బిస్మిల్లా ట్రేడర్స్ ఎరువుల దుకాణంను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది ఇందులో అధిక ధరలకు ఎరువులు అమ్ముతూ యజమాని పట్టుబడ్డారు అలాగే అనుమతులు లేకుండా, సరైన ఇన్వాయిస్‌లు లేకుండా, రైతులకు రసీదులు ఇవ్వడం లేదు రికార్డులు సరిగా నిర్వహించక పోవడం వలన సదరు దుకాణంలోని ఒక లక్ష 35 వేలు రూపాయలు విలువ చేసే 200 బస్తాల ఎరువులతో పాటు పూర్తిగా సీజ్ చెడం జరిగినది అలాగే దుకాణం లైసెన్ను పూర్తిగా రద్దు చేయడానికి సిఫారసు చేయడం జరిగినది ఈ తనిఖీలో విజిలెన్స్ వ్యవసాయ అధికారి రామాంజనేయరెడ్డి, విజిలెన్స్ వెంకట రమణ, బంగారూపాలెం మండల వ్యవాయాధికారి చిట్టిబాబు పాల్గొన్నారు

## జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 20**

బంగారుపాళ్యం మండలంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ యువ నేత ఎన్.ఆర్.ఐ.ఎన్ పి విక్రమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఎన్నారై విక్రమ్ మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ మంచి మనసున్న వ్యక్తిని అందరికీ సహాయం చేసే గుణం, అందరి పట్ల ప్రేమ కలిగి, స్నేహపూర్వకంగా జీవించే వ్యక్తిని, తెలియజేశారు బంగారుపాళ్యం మండల ఎన్ పి విక్రమ్ యూత్ భారీ కేక్ కట్ చేసి హ్యాపీ బర్డ్ జూనియర్ ఎన్టీఆర్ అని నినాదాలతో ఒకరికొకరు సంతోషాన్ని తెలియజేస్తూ తన అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలోఎంపీ కోదండ రామానాయుడు, బెజవాడ చందు. బెజవాడ నవీన్, దుర్గా చౌదరి, విజయ్ చౌదరి, బాల, మొగిలి వారి పల్లితేజ, తగ్గువారిపల్లి భార్గవ్ చౌదరి, విక్రమ్, మొగిలివారిపల్లి తులసి. శేషాపురం కిరణ్, శేషాపురం సమీర్, రియల్ ఎస్టేట్ ప్రకాష్ నాయుడు, శరత్, గుంతూరు శివ, నలగాంపల్లి రామయ్య, సెట్టేరి సౌందర్, నల్ల గాంపల్లి అబ్బు, హర్ష, గౌస్, బాచి, ధనుష్, గిరి, రమేష్, సందీప్, వంశీ, సుమన్, రాకే ష్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు

# మహానాడుకు జూనీయర్...

**కడప :** తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు సమయం ఆసన్నం అవుతోంది. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడు కడపలో జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు. ప్రధానంగా కమిటీలు ఏర్పాటు చేశారు. భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు ఇది. అందుకే ఘనంగా నిర్వహించాలని ప్లాన్ చేశారు. అయితే ఈసారి చేసే రాజకీయ తీర్మానాలు కీలకంగా మారనున్నాయి. మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీ మనుగడ సాధించేలా కీలక నిర్ణయాలు తీసుకొనున్నారు. ముఖ్యంగా నందమూరి కుటుంబ సభ్యులను మహానాడులో భాగస్వామ్యం చేయనున్నారు. ఈసారి మహానాడుకు జూనియర్ ఎన్టీఆర్ ను పిలవాలని నిర్ణయం పార్టీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.తెలుగుదేశం పార్టీకి మహానాడు పండుగ లాంటిది. ఆ పార్టీ ఆవిర్భావము నుంచి నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఎన్టీఆర్ మరణానంతరం కూడా ఆయన జయంతి నాడు మహానాడు ను నిర్వహిస్తూ వచ్చారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కడప జిల్లాలో మహానాడు ను నిర్వహించాలని నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు కడప జిల్లాలో మహానాడు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా మహానాడు నిర్వహించాలని టిడిపి హై కమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కడపలో మహానాడు కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్య నేతలు హాజరు కానున్నారు.మరోవైపు నందమూరి హీరోలను భాగస్వాములను చేయాలని టిడిపి హై కమాండ్ భావిస్తోంది. అందులో భాగంగా చాలా కాలంగా పార్టీ వ్యవహారాలకు, కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న జూనియర్ ఎన్టీఆర్ ను మహానాడుకు ఆహ్వానించాలని నిర్ణయించినట్లు సమాచారం. అందుకు సంబంధించి నందమూరి బాలయ్య చొరవ తీసుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 2009 ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం జూనియర్ ఎన్టీఆర్ ప్రచారం చేశారు.

# స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి..





## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం మే 20**

'స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన మహోన్నత వ్యక్తి' అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.మంగళవారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 69వ వర్ధంతి సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు మరియు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో పుట్టి,వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు,టంగుటూరి ప్రకాశం పంతులు.ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాడు. ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు అని కొనియాడారు.ఆయన పదకొండోయేట తండ్రి మరణించడంతో,పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది.ఒంగోలులో ఆమె భోజనశాల నడపవలసి వచ్చింది.ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూటకూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరాడు.పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవాడు.తద్వారాగాంధీజీ పిలుపుతో తన ప్లీడరు వృత్తిని వదిలి జాతీయోద్యమంలోకి ఉరికాడు.తన సర్వస్వాన్ని ప్రజాసేవకే అంకితం చేశాడు. లాయర్ గా ఎంతోమందిని జైళ్ళనుంచి బైటకు తెచ్చిన ఆయన ప్రజలకోసం తాను స్వచ్ఛందంగా జైలుశిక్షను అనుభవించాడు.గాంధీజీ ఆశయాల ప్రచారం కోసం 'స్వరాజ్య' పత్రికను స్థాపించి గాంధీజీ నిజమైన అనుచరునిగా ఆయన మెప్పును పొందాడు.ప్రకాశం, లా టైమ్స్ అనే న్యాయవాద పత్రికకు కూడా సంపాదకత్వం వహించేవాడు. అదే సంవత్సరం కేవలం 13 నెలల తన ప్రభుత్వ కాలంలో ఆ రోజుల్లోనే14 నీటి పారుదల ప్రాజెక్టులు స్థాపించాడు.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపించాడు. తెలుగు వారికి ఓ హైకోర్టు స్థాపించాడు.రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా దేశంలోనే తొలిసారిగా ఖైదీలందరినీ విడుదల చేసినమహనీయుడని అయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఐ ప్రదీప్ ఏఈలు కోటేశ్వరరావు మాధవరావు మెప్మా అధికారి కే రఘు శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు మున్సిపల్ మరియు మెప్మా సిబ్బంది మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు లింగ వివక్ష పై అవగాహన



**కనిగిరి స్వర్ణ సాగరం మే 20**

బంగారు బాల్యం, కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి పరిధిలోని చింతలపాలెం ఎస్ సి కాలనిలోని ప్రాథమిక పాఠశాల నందు కిశోర బాలికలకు లింగ వివక్ష పై అవగాహన కల్పించారు.కిశోర బాలికలకు లింగ వివక్షత గురించి అవగాహన కల్పించడం అనేది సమాజంలో లింగ సమానత్వం సాధించడానికి చాలా ముఖ్యమని సీడీపీఓ పి. సరోజిని అన్నారు. ఈ అవగాహన ద్వారా బాలికలు లింగ వివక్షతను ఎదుర్కోవడానికి మరియు సమాజంలో మార్పు తీసుకురావడానికి సహాయపడతారని తెలిపారు.ఈ సందర్భంగా లింగ వివక్షత అంటే ఏమిటో వివరించారు.లింగ వివక్షత యొక్క వివిధ రూపాలు, లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత,లింగ వివక్షను ఎదుర్కొనుటకు మార్గదర్శకాలపై, 100,112,181,1098 హెల్ప్ లైన్ నెంబర్లు పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుమతి, మహిళా పోలీస్ లు అనూష, లక్ష్మి,హెల్త్ సూపర్ వైజర్ ఉమామహేశ్వరరావు,ఎ ఎన్ ఎం శైలజ,పారా లీగల్ వాలంటీర్,సర్టిఫైడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు,అంగన్వాడీ టీచర్స్,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ ఆయాలు, బంగారు బాల్యం కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

## ఎంపీడీవో విజయలక్ష్మి

**స్వర్ణ సాగరం ఓజిలి మే 20:**



మండల పరిషత్ కార్యాలయం లో మండల సర్వసభ్య సమావేశం ను బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంకు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు హాజరుకావాలని కోరారు.

# పూతలపట్టు మండల కేంద్రంలో ఘనంగా గంగమ్మ జాతర ప్రారంభం



**పూతలపట్టు స్వర్ణ సాగరం మే 20**

పూతలపట్టు మండల కేంద్రంలో మంగళవారం వంశపార పర్యాయంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త జగదీశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పూతలపట్టు గంగమ్మ జాతర ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు లేని విధంగా ఈసారి కనీ విని ఎరుగని విధంగా గంగ జాతర నిర్వహిస్తున్నామన్నారు బుధవారం సాయంత్రం మూడు గంటలకు నిమజ్జన కార్యక్రమం మేళ భాజా భజంత్రీలు బాణాసంచా నడుమ ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నారు

# మండల మెజిస్ట్రేట్కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

## అంబేద్కర్ సేవ సంఘం ఉపాధ్యక్షులు ఏపూరి రమణయ్య

**స్వర్ణ సాగరం డోర్నకల్ మే 20**



డోర్నకల్ నూతన తహశీల్దార్ గా బాధ్యతలను స్వీకరించిన ఎం.ఇమ్మానియేల్ ను అంబేద్కర్ సేవా సంఘం ఉపాధ్యక్షుడు ఏపూరి రమణయ్య ,పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఫరిద్, శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డోర్నకల్ లో ఉన్న పలు సమస్యలపై చర్చించారు

# గంగమ్మ ను దర్శించుకున్నా సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి





**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి**

ఎన్టీఆర్ నగర్ లోని గంగమ్మ ను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి భార్య శ్రీవాణి రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఆమెకు ఎన్టీఆర్ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు స్వాగతం పలికి గంగమ్మ తల్లి దర్శనానంతరం ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గంగమ్మ తల్లి భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శివ కుమార్ యాదవ్,కంచి గురవయ్య,పఠాన్ ఫరీద్,మున్నా రాయల్,ఎల్ఐసి చంద్ర, రేవంత్,యోగ,బావాజీ ,సూరి,సాయి, రాజశేఖర్, ఇమ్రాన్, భాను,ముని,ప్రవీణ్, మోహన్, అయ్యోరూ బాబాయ్,రెడ్డి భాష,చెంచురాయి,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# కాటంరెడ్డి దినేష్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ...



**కోవూరు, స్వర్ణ సాగరం, మే 20:**

కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకులు కాటంరెడ్డి దినేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. వైసిపి యువనేత కాటంరెడ్డి దినేష్ రెడ్డికి కోవూరు మండల వైసిపి సేవాదళ్ అధ్యక్షులు గాజుల మల్లికార్జున రావు, వైసిపి మండల వైస్ ప్రెసిడెంట్ జానా వెంకటేశ్వర్లు గౌడ్, వైసిపి నాయకులు కొండ మాల్యాద్రి లు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దినేష్ రెడ్డి నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దినేష్ రెడ్డికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయన రాజకీయ జీవితంలో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

# గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ని కలిసిన మద్దిపట్లపల్లి శీను



**ఐరాల ,మే 20 స్వర్ణ సాగరం**

ఐరాల మండలం,గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు పాశి%శీ% సునీల్ కుమార్ ని కలిసిన మద్దిపట్లపల్లి శీను . గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ని మద్దిపట్లపల్లి బూత్ కమిటీ మెంబర్ శీను మర్యాదపూర్వ కలిసి కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ప్రసాదాలను అందజేసి దుశ్యాలవతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం



**బైరెడ్డిపల్లి స్వర్ణసాగరం మే 20 :-**

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామములో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో హెచ్ ఈ కాంతమ్మ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా , టై ఫాయి డ్, జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని, గర్భవతులకు,బాలింతలకు తీసుకోవలసిన పోషకాహారం,మరియు జాగ్రత్తలు అలాగే కిల్కారి సేవలు గురించి గర్భవతులు ఆసుపత్రిలో చికిత్స లు చేంచుకోవాలని ,అలాగే హాస్పిటల్ లో కాన్పులు కావాలని వివరించడం జరిగింది. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత శుభ్రత పాటించాలి అని వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆశా శాంతమ్మ, ఆదిలక్ష్మి , గ్రమసంగం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సినీ హీరో నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు





## కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు

**కాణిపాకం, మే 20 స్వర్ణ సాగరం**

కాణిపాకం, ఘనంగా సినీ హీరో నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు. కాణిపాకం మంగళవారం మండలంలోని నందమూరి తారక రామారావు అభిమానులు ఆధ్వర్యంలో అందరూ కలిసి కాణిపాకం, అగరంపల్లి మూడు రోడ్ల కూడలి సినిమా థియేటర్ వద్ద భారీ కేక్ కట్ చేసి కార్యక్రమానికి విచ్చేసిన పంచిపెట్టారు, అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, మధ్యాహ్నం అభిమానుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు పవన్ కుమార్, విక్రమ్, నాని, నవీన్, సాయి, వినాయక, గురు, బందార్ల హేమంత్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయండి- సిఐటియు



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

కార్మికుల గొంతునొక్కుతున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్- సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, సమాన పనికి సమాన వేతమివ్వాలని కోరారు. ఉపాధి పథకానికి బడ్జెట్లో నిధులు పెంచి ఏడాదికి రోజుకు రూ.600 వేతనం, 200 రోజుల పనిదినాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్స్ ను యధాతదంగా కొనసాగించాలని అన్నారు. ఉపాధి నిధులను ఇతర పథకాలకు మళ్లించరాదని విజ్ఞప్తి చేశారు. పంటలకు మద్దతు ధర కల్పిచి ప్రభుత్వమే రైతుల నుంచి పంటలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ భానుప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, సిఐటియు శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి పెనగడం గురవయ్య, ప్రజానాట్యమండలి జిల్లా నాయకుడు వేణు, సిఐటియు నాయకులు రాపూరు సుబ్రమణ్యం, గురునాథం, రాజా తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులు విగ్రహావిష్కరణ చేసిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి





స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

పెద్ద కనపర్తి గ్రామంలో మహనీయులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు పరసారత్నం కోలా ఆనంద్ లు పాల్గొన్నారు.శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మహోన్నతమైన కార్యక్రమానికి నేను రావడం చాలా సంతోషంగా ఉంది అని మనుషులంతా ఒక్కటే అని కులమత బేధాలు లేకుండా జీవించడమే మన అందరి లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు మేధావులు పాల్గొన్నారు.

## సత్యవేడు రెగ్యులర్ తహసిల్దారుగా రాజశేఖర్



సత్యవేడు స్వర్ణ సాగరం మే 20

సత్యవేడు రెగ్యులర్ తహసిల్దార్ గా రాజశేఖర్ నియమితులయ్యారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.ప్రస్తుతం రాజశేఖర్ వరదయ్యపాలెం తాసిల్దారుగా పనిచేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇక్కడ తహసిల్దార్గా పనిచేస్తున్న టీవీ సుబ్రహ్మణ్యం డిప్యూటేషన్ పై బదిలీ కావడం జరిగింది.దీంతో వరదయ్యపాలెం తహసిల్దార్ గా పని చేస్తున్న రాజశేఖర్కు ఇన్చార్జి బాధ్యతలను అప్పగించారు. అయితే వరదయ్యపాలెం,సత్యవేడు మండలాల్లో రెవిన్యూ సంబంధించిన సమస్యలను చూడడానికి పనిభారం అధికమయ్యాయి.ఈ క్రమంలో సత్యవేడు రెగ్యులర్ తాసిల్దారుగా రాజశేఖర్ నియమితులయ్యారు.కాగా వరదయ్యపాలెం నూతన తాసిల్దార్గా సుదీర్ ను నియమించినట్లు సమాచారం

## ఎల్లమ్మ తల్లి పూజా కార్యక్రమం నిర్వహించిన మార్కెట్ కమిటీ చైర్మన్

మార్కెట్ కమిటీ చైర్మన్
రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్జి

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా మే / 20



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన ఎల్లమ్మ తల్లి దేవత పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ ముఖ్య నాయకులు గల్లా వెంకటేశ్వర్లు దొంగర వెంకటేశ్వర్లు,మంజు నాయక్ గొట్టే రామయ్య, మధిర ప్రతాపరెడ్డి గుజ్జుల వెంకటరెడ్డి నర్సింగ్ వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,ఖాదర్ సాబ్,మజీద్,పున్నయ్య మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ఎంపీడీవో విజయలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షుడు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు

స్వర్ణ సాగరం ఓజిలి మే 20:

పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు అందరూ మొక్కలు నాటాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎంపీడీవో మంగళవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయాలు, పంచాయితీలు, ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునన్నారు. ప్రస్తుతం ప్రజలు వాహనాలు విరివిగా వాడడంతో కాలుష్యం పెరిగిపోయిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ చెట్టును అధికంగా నాటాలన్నారు. మొక్కలను అధికంగా నాటడంతో వర్షాలు సమృద్ధిగా కొలిచి కాలుష్యాన్ని నివారించవచ్చునని తెలిపారు.

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

టిడిపి మండల అధ్యక్షుడు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ -ఆంధ్ర కార్యక్రమం అధికారులు విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రజలు ఆరోగ్యంగా నివసించేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు ప్రతి శనివారం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు విధిగా ఆచరించాలని తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను దూరం చేయవచ్చునని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రజలను ఎంతో చైతన్యవంతం చేస్తుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలను బాధ్యతగా నాటాలని చెప్పారు. అధికారులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాస్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు కంకణాల సత్య వరప్రసాదరావు, మన్మధ రావు, వెంకటేష్ యాదవ్, ఈఓపిఆర్డి రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన బొజ్జల సుధీర్ రెడ్డి





స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి పంచాయతీ గ్రీన్ పానెల్ వారు సిఎస్ఆర్ ఫండ్స్ కింద ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ప్రజల విజ్ఞప్తి మేరకు ఈఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసిన గ్రీన్ ప్యానెల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలానే మండలంలోని మరికొన్ని గ్రామాలలో మరిన్ని ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రావణ్ కుమార్ (కేఎస్ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు






కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా మే / 20

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రం లోని శాంతి స్థూపం వద్ద కస్తాల శ్రావణ్ కుమార్(కేఎస్ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ ప్రారంబించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ కస్తాల శ్రావణ్ జ్ఞాపకార్థం దిల్ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల హుజూర్ నగర్ పట్టణంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా శాంతి స్థూపం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారుల దాహం తీర్చడం ఎంతో పుణ్య కార్యమని ఇంత మంచి ఆలోచన చేసిన కేఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేదలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుక్కడపు మహేష్ గౌడ్, హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కోలపూడి యోహాన్, ఐఎన్టిసి మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి,ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు,మూడో వార్డ్ ఇంచార్జి గంజి శివ,షేక్ అలీ, కందుకూరి రాము,గోపాల్ దాస్ కిరణ్,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,ఆవుల హరికృష్ణ,గోపి మరియు దిల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# వజ్రాలపురం బోయకొండ అమ్మవారికి కాణిపాకం ఆలయం నుండి పట్టు వస్త్రాలు సారే సమర్పించిన ఎమ్మెల్యే

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 20

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలో వెలసిన శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ 26 వ వార్షికోత్సవ సందర్భంగా రెండవ రోజైన మంగళవారం పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ శ్రీ కాణిపాకం వినాయక స్వామి ఆలయం నుండి వజ్రాలపురం బోయకొండ అమ్మవారికి పట్టు వస్త్రాలు సారె సమర్పించారు ఎమ్మెల్యే మురళీ మోహన్ కు ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప వీరి కుమారుడు గోపి దంపతులు శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో కాణిపాకం అర్చకుల ద్వారా కుంకుమార్చన చేసి వారిని ఆశీర్వదించారు. వీరితోపాటు బొమ్మాయిపల్లి కు చెందిన పారిశ్రామిక వేత్త ఈశ్వర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు, నూతన మండల అధ్యక్షుడు ఎన్ పీ ధరణి నాయుడు, బెంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్తలకు శాలువలు కప్పి పూలమాలలు వేసి ఆలయ ధర్మకర్తలు వారి కుమారుడు గోపి ఘన స్వాగతం పలికారు. మంగళవారం జరిగిన అమ్మవారి వేడుకల్లో భక్తులకు కనువిందు చేసే విధంగా





బ్యాండు వాయిద్యాలు, అమ్మవారికి పొంగళ్ళు, మేకపోతుల బలి, మ్రొక్కుబడులు, అమ్మవారి అలంకరణ వేషధారణతో భక్తులకు కనువిందు చేసే విధంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం విందు కార్యక్రమాలు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు భోజన కార్యక్రమాలను నిర్వహించారు. పోలీసు, స్కౌట్స్ పిల్లలు బందోబస్తు నడుమ భక్తులకు దర్శన ఏర్పాట్లు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నిర్వహించారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తులతో వజ్రాలపురం బోయకొండ అమ్మవారి ఆలయం ఉదయం నుండి చుట్టుపక్క గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు బుస్సా నాగరాజు గౌడ్, ఎల్లప్ప, అట్లూరి వేణుగోపాల్, లేభాకుల మురళి,ఉషా నరేష్,సుబ్బానాయుడు, రామ్మూర్తి నాయుడు, రాజేంద్రనాయుడు, శంకరయ్య,తులసి,కె. పట్టాభి, డి. వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం చేస్తున్న దాసరి రాజేంద్ర కు అభినందనలు

నెల్లూరు స్వర్ణ సాగరం మే20

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, శ్రీ పొట్టిశ్రీరాములు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యుడు మరియు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్ర ప్రసాద్ సంవత్సరానికి 4 సార్లు రక్త దానం చేయాలనే లక్ష్యంతో ఈ సంవత్సరము క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా 2 వ సారి మరియు నేడు 20.05.2025 వ తేదీన 53వ సారి రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. ప్రతి సంవత్సరం రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంకు 16000 కు పైగా రక్త దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారని, సహజంగా ఎండాకాలములో రక్తకొరత ఆత్యధికముగా ఉండుట, డెంగ్యూ జ్వరాలు వలన, ఆపదలలో ఉన్నవారికి రక్తదానం చేయుట కొరకు ప్రతి ఒక్కరు తమ మిత్రులను, బందువులను రక్తదానం మీద అవగాహన కలిగించి వారిని రక్తదాతలుగా చేసి సమాజానికి మంచి జరిగే కార్య క్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి వక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే రక్తకొరత తగ్గి ఆపదలో ఉన్న అనేకమంది ప్రాణాలు రక్షించవచ్చు అని తెలియజేశారు. అనంతరం రాజేంద్ర ప్రసాద్ పిలుపు మేరకు, వి. నవీన్ మరియు పి.జి. మహేష్ బ్లడ్ సెంటర్ నందు రక్త దానం చేశారు.



ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి పి.మస్తానయ్య, మరియు న్యాయవాదులు బి.యస్ రంగరాజన్ నాగ శ్రీనివాస్ ఏడుకొండలు, పేటేటి భాస్కర్, శ్రీమతి కృష్ణ వేణి కె పోలయ్య కృష్ణమూర్తి, ఎం. శ్రీనివాసులు, రామాంజనేయులు మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని దాసరి రాజేంద్రప్రసాద్ సేవలను కొనియాడారు.

## డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఎంజీ రెడ్డి

రేణిగుంట స్వర్ణ సాగరం మే 20



డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) చైర్మన్గా ప్రమాణం స్వీకారం చేయనున్న శుభ సందర్భంగా ప్రజలని స్వచ్ఛందంగా కార్యక్రమానికి విచ్చేయాలని రేణిగుంట టీడీపీ యువ నాయకుడు ఎంజీ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21 న బుధవారం సాయంత్రం ఐదు గంటలకు సెంట్రల్ పార్క్ రోడ్డు ఎదురుగా (తుడా సర్కిల్) తిరుపతి వద్ద జరుగనుంది తెలిపారు. కావున కూటమి నాయకులు కార్యకర్తలు మరియు డాలర్ అభిమానులు అందరూ వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా రేణిగుంట టిడిపి యువ నాయకుడు, వార్డు సభ్యుడు ఎంజీ రెడ్డి పిలుపునిచ్చారు.

## రాష్ట్ర కౌన్సిల్ మహాసభలను జయప్రదం చేయాలి



నాయుడుపేట స్వర్ణసాగరం మే 20.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు జూన్ 5న విజయవాడలో నిర్వహించనున్న 3వ రాష్ట్ర కౌన్సిల్ మహాసభలను జయప్రదం చేయాలని నాయుడుపేట యూనిట్ అధ్యక్షులు బి సాయిరామ్ కిషోర్ కోరారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయిరామ్ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర కౌన్సిల్ మహాసభలో రాష్ట్ర ఉద్యోగుల సమస్యలపై చర్చించనున్నట్లు తెలియజేశారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు విజయవాడకు తరలి వెళ్లేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ ఏం గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మమత, స్వర్ణలత, సెక్రటరీ రమేష్ ,జాయింట్ సెక్రెటరీ ఈశ్వరమ్మ, లలిత, జాన్, శిరీష, ట్రెజరర్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడు 786రఫీని సన్మానించిన నేతలు

నాయుడుపేట స్వర్ణసాగరం మే 20.



తెలుగుదేశం పార్టీ నాయుడుపేట పట్టణ నూతన అధ్యక్షుడుగా నియమితులైన మున్సిపల్ వైస్ చైర్మన్, 786 సేవా సంస్థ అధినేత షేక్ రఫీని మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని షేక్ రఫీ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి బిరదవాడ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి నానబాల సుబ్బారావు, టిడిపి నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నిత్య కృష్ణారెడ్డిలు రఫీకి శాలువాలు కప్పి, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వజ్రాలపురం బోయకొండ అమ్మవారి భక్తులకు భారీ భోజన ఏర్పటు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 20



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలో వెలసిన శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ 26 వ వార్షికోత్సవ జాతర సందర్భంగా రెండవ రోజైన మంగళవారం ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప వీరి కుమారులు గోపి,పురుషోత్తం దంపతులు,జి ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత పారిశ్రామిక వేత్త ఈశ్వర్ నాయుడు దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వజ్రాలపురం బోయకొండ జాతరకు వచ్చిన వేలాది మంది భక్తులకు బెంగళూర్ నుండి వచ్చిన వంట మాస్టర్ లచే భారీగా భోజన ఏర్పట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు బుస్సా నాగరాజు గౌడ్, ఎల్లప్ప, అట్లూరి వేణుగోపాల్, లేభాకుల మురళి,ఉషా నరేష్,సుబ్బానాయుడు, రామ్మూర్తి నాయుడు, రాజేంద్రనాయుడు,బుజ్జి నాయుడు, శంకరయ్య,తులసి,కె. పట్టాభి, డి. వేణుగోపాల్, జీవ,మణికంఠ,బెంగళూరు యువరాజ్, బొమ్మాయిపల్లి గౌరీ యువత సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభావంగా ప్రారంబమైన వజ్రాలపురం బోయకొండ గంగమ్మ జాతర

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 19



చిత్తూరు జిల్లా పూతలపట్టునియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని శ్రీ వజ్రాలపురం బోయకొండ పై వెలసిన గంగమ్మ జాతర 26 వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప కుటుంబ సభ్యులు ఉదయం వినాయక పూజతో అంకురార్పణ చేసి అనంతరం అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు పసుపు కుంకాలతో పాటు తీర్థ ప్రసాదాలను అందించారు ఈ కార్యక్రమంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు అమ్మవారికి భక్తులు పొంగల్లు పెట్టి అమ్మవారి వేషధారణలో వచ్చి భక్తులు తమ కోరికలను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పూతల పట్టు నియోజకవర్గ శాసనసభ్యులు కలికిరి మురళి మోహన్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తెలంగాణ మాజీ మంత్రి శ్రీనివాస గౌడ్, తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు, నూతన అధ్యక్షులు ఎన్పి ధరణినాయుడు,ఐరాల మండలం అధ్యక్షులు హరిబాబు నాయుడు, పూతలపట్టు అధ్యక్షులు దొరబాబు చౌదరి, యాదమరి అధ్యక్షులు మొరార్జీ, ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు అట్లూరి వేణుగోపాల్, లేబాకుల మురళి, ఉషా నరేష్, శివలింగయ్య, ఎల్లప్ప, సుబ్బా నాయుడు,రామ్మూర్తి నాయుడు, రాజేంద్ర నాయుడు, శంకరయ్య, తులసి, కే. పట్టాభి, డి. వేణుగోపాల్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

పలు సేవా సంఘాల ద్వారా వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ యుక్త వయసు నుండే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వజ్రం కిషోర్ కు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దుశ్శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కిషోర్ క్రమశిక్షణ మరియు నిబద్ధత కలిగిన సీనియర్ క్రియాశీలక నాయకుడు అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కొనియాడారు.తాను నమ్మిన సిద్దాంతాన్ని తుచా తప్పకుండా పాటిస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించేవారని తెలిపారు. రాబోయే రోజులలో అటు రాజకీయంగా, ఇటు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా భగవంతుని ఆశీస్సులు కిషోర్ కు ఉండాలని సుధీర్ అభిలషించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, కార్యదర్శి డా.జి.దశరధాచారి, గాలి చలపతి నాయుడు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రావిళ్ళ మునిరాజా నాయుడు,డి.వి.నారాయణ,దుర్గా ప్రసాద్, కోట.చంద్రశేఖర్,రవీంద్రనాథ్ రెడ్డి,డిల్లీ బాబు, వినయ్, భాస్కర్,కృష్ణమూర్తి,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు లింగ వివక్ష పై అవగాహన కార్యక్రమం



కనిగిరి స్వర్ణ సాగరం మే 20

కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి మండలంలోని చాకిరాల అంగన్వాడీ కేంద్రంలో కనిగిరి సీడీపీఓ సరోజని ఆదేశాలు మేరకు కిశోర బాలికలకు లింగ వివక్ష పై అంగన్వాడీ కార్యకర్త దీపిక అవగాహన కల్పించారు.కిశోర బాలికలకు లింగ వివక్షత గురించి అవగాహన కల్పించడం అనేది సమాజంలో లింగ సమానత్వం సాధించడానికి చాలా ముఖ్యమని ఆమె అన్నారు. ఈ అవగాహన ద్వారా బాలికలు లింగ వివక్షతను ఎదుర్కోవడానికి మరియు సమాజంలో మార్పు తీసుకురావడానికి సహాయపడతారని తెలిపారు.ఈ సందర్భంగా లింగ వివక్షత అంటే ఏమిటో వివరించారు.లింగ వివక్షత యొక్క వివిధ రూపాలు, లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత,లింగ వివక్షను ఎదుర్కొనుటకు మార్గదర్శకాల పై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త దీపిక ఏఎన్ఎం సౌజన్య ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ ఆయాలు,తదితరులు పాల్గొన్నారు.'

## ఘనంగా సినీ హీరో జూనియర్ ఎన్ టి రామారావు జన్మదిన వేడుకలు



కార్యక్రమంలో ఎన్ టి ఆర్ అభిమానులు

తవణంపల్లి మే 20 స్వర్ణ సాగరం

తవణం పల్లిమడలం, ఘనంగా సినీ హీరో నందమూరి ఎన్ టి రామారావు జన్మదిన వేడుకలు. తవణం పల్లిలో మంగళవారం మండలంలోని నందమూరి ఎన్ టి రామారావు అభిమానులు ఆధ్వర్యంలో అందరూ కలిసి భారీ కేక్ కట్ చేసి కార్యక్రమానికి విచ్చేసినవారి పంచిపెట్టారు, అనంతరం కార్యక్రమం నిర్వహించారు, మధ్యాహ్నం అభిమానుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమంలో నందమూరి ఎన్ టి రామారావు అభిమానులు, గోపి యాదవ్ గోపి కృష్ణ యాదవ్ సుబ్రహ్మణ్యం వేణు యాదవ్ మనీ గను వినాయక పూర్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వరదయ్యపాలెంకు వీడనున్న మురుగు సమస్య.. ప్రజలకు తీరనున్న డ్రైనేజీ కష్టాలు

పలించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవ..

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మే 20

వరదయ్యపాలెంలో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.39 లక్షలు తుడా నిధులు .కూటమి ప్రభుత్వంలో అబివృద్ధి పనులకు నిధులు వరద .దశాబ్దాల కాలంగా మండల కేంద్రంలో డ్రైనేజీలు లేకపోవడంతో ప్రజలు మురుగు సమస్యతో అవస్తలు పడుతున్నారు. ఇళ్లలోని మురుగు నీరు రహదారుల్లో ప్రవహిస్తూ ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ఇక వర్షం వస్తే చాలు. రహదారులు మురికి మడుగులుగా మురికి కుపాలుగా మారి రాకపోకలకు నిత్యం నరక ప్రాయంగా ఉంది.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ఈ సమస్యని పలుమార్లు తుడా చైర్మెన్, వైస్ చైర్మన్ దృష్టికి విన్నవించారు.ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవ కృషి ఫలితంగా వరదయ్యపాలెంలో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.39 లక్షలు నిధులు మంజూరు అయింది.



దీంతో మంగళవారం తుడా డీఈ నరేశ్ బాబు,ఏఈ మురళి మోహన్ లు వరదయ్య పాలెంలో పర్యటించి డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రహదారి పక్కనే స్థలం పరిశీలన చేశారు.దాదాపు పట్టణం నుంచి గోవర్ధన పురం మారేడు కాలువలో అనుసంధానం వరకు కాలువ నిర్మాణానికి అంచనా వ్యయంను రూపొందించి నిర్మాణ ఏర్పాట్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు.దీంతో ఎంతోకాలంగా ప్రజలు ఎదురు చూస్తున్న డ్రైనైజీ కాలువలకు గ్రహణం వీడిందనీ, మురుగు కాలువలతో మురుగు కష్టాల నుంచి విముక్తి కలిగిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

పల్లెల ప్రగతి... ఈ మాట విని.. చూసి అయిదేళ్లు అయింది. గత వైసీపీ హయాంలో జగన్ పాలనలో అబివృద్ధి అనే విషయాన్ని ప్రజలు మరచి పోయిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ప్రజలు పల్లె ప్రగతి రాష్ట్ర అబివృద్ధి కోసం కూటమి ప్రభుత్వంకు పట్టం కట్టడంతో... ఏడాదిలో గ్రామాల్లో అబివృద్ధి పనులు జోరందుకుంటో%శీ%ది.

స్వర్ణసాగరం



# ఎడ్ల పందేలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం మే 20

ఎడ్ల పందేలు రైతులకు పశుపోషకులకు ఉత్సహ పరిచేందుకు దోహదడతాయని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.హనుమాన్ జయంతని పురస్కరించుకొని పీసీ పల్లి మండలం అలవలపాడు గ్రామంలో మంగళవారం జాతీయ స్థాయి ఒంగోలు జాతి పశు ప్రదర్శన పోటీలను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




పీ సీ కేశవరావు

కనిగిరి స్వర్ణ సాగరం మే 20

అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు పీసీ కేశవరావు తెలిపారు. మంగళవారం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కనిగిరి పట్టణజంలోని వివిధ రంగాల కార్మికులు ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. పనికి తగ్గ జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగె జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# శ్రీ శ్రీ శ్రీ పర్వతాల గంగమ్మ తల్లి జాతర



రేణిగుంట స్వర్ణ సాగరం మే 20

రేణిగుంట కరకంబాడి పంచాయతీ, తారక రామా నగర్ నందు ఈరోజు శ్రీ శ్రీ శ్రీపర్వతాల గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు రంగ రంగ వైభవంగా ఘనంగా జరిగాయి. తారక రామా నగర్ గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఉపవాస దీక్షలతో,అమిల్లు పోసి,పొంగళ్ళు, అమ్మవారికి సమర్పించి,కాయ,కర్పూరముతో అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రవీంద్ర వైస్ చైర్మన్ బుజ్జి నాయుడు వారి మాటల్లో ముందుగా శ్రీశ్రీశ్రీ పర్వతాల గంగమ్మ తల్లి జాతర శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రంగ రంగ వైభవంగా గంగమ్మ తల్లి జాతర చేయడం జరిగింది వచ్చే ప్రతి భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నది, కాబట్టి ముందుగా చలవ పందిర్లు వేసాము, అనంతరం నీల బాటలు, మజ్జిగలు పంపిణీ చేయడం జరిగింది, తారకరామా నగర్ కరకంబాడి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపుతండాలుగా విచ్చేసి అమ్మవారికి పొంగలి సమర్పించి అమిల్లి పోసి మొక్కుళ్ళు తీర్చుకుంటున్నారు అని చెప్పారు. ఈ ఏటా వర్షాలు బాగా పడి, పంటలు బాగా పండి,ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలందరినీ చల్లగా దీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.ఆలయ కమిటీ చైర్మన్ రవీంద్ర, వైస్ చైర్మన్ బుజ్జి నాయుడు, జనరల్ సెక్రెటరీ కృష్ణమూర్తి, సలహాదారులు, కమిటీ సభ్యులు, లక్ష్మమ్మ, తులసి, జయచంద్ర, ఉబయదారులు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ హర్తల్

కనిగిరి స్వర్ణ సాగరం మే 20



ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హనుమంతుడుపాడు మండలంలోని నందనవనం పాపిరెడ్డిపల్లి మంగంపల్లి గ్రామాలలో ఉపాధి కూలీలు గ్రామీణ హర్తల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. వీరు మాట్లాడుతూ గత ఐదు నుండి ఏడు వారాల వరకు ఉపాధిలో పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కూలీలను తీవ్ర ఇబ్బంది పాలు చేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు కొంతమంది కూలీలకు గత సంవత్సరంలో పనిచేసిన బిల్లులు సైతం రాలేదని తెలిపారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు నిధులు విడుదల చేయాలని వీరు డిమాండ్ చేశారు.కనీస వేతనం 600 రూపాయలు కూలి పెంచుతూ ప్రతి జాబ్ కార్డుదారులకు 200 రోజులు పని గ్యారంటీ చేయాలని విజ్ఞప్తి చేశారు తీవ్రమైన కరువు నీటి ఎద్దడి ఇతర ఎలాంటి ఉపాధి అవకాశాలు లేనటువంటి పశ్చిమ ప్రకాశం హనుమంతునిపాడు మండలంలో కూలీల వలస బాట పట్టకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు ఉపాధి కూలీలందరికీ ప్రభుత్వమే ఉచిత భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు పని ప్రదేశాలలో మౌలిక వసతులు త్రాగునీరు మజ్జిగ టెంట్లు బట్టలు ఏర్పాటు చేయాలన్నారు. రవాణా చార్జీలు పనిముట్ల కు ఇచ్చే బాడుగలు చెల్లించాలని నూతనంగా పనిముట్లు మంజూరు చేయాలని మెడికల్ కిట్లు అందించాలని మెట్లకు అదనపు పారితోషం చెల్లించాలని ప్రతి వారం ప్లే స్లిప్పులు పంపిణీ చేయాలని ఈ సందర్భంగా వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి మెట్లు నాగూరు నాసర్ వలి రంజాన్ బి సుబ్బరాయుడు కోటయ్య శివ లక్ష్మీనారాయణ కొట్టూరు సుబ్బరాయుడు ఆకుపాటి వెంకట్రావు కావేటి రాధారెడ్డి నారాయణరెడ్డి గిద్దా వెంకటేశ్వర్లు రాములు తదితరులు పాల్గొన్నారు.

# నాగలాపురం - చిన్న పాండూరు రోడ్డు నిర్మాణం చేపట్టండి

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం .

## సత్యవేడు సి హెచ్ సి లో వైద్యుల కొరత తీర్చాలని డి.సి.హెచ్.ఓకు వినతి

## రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని జేసీ, డీఆర్ఓ కు విజ్ఞప్తి.

## పెండింగ్ రోడ్లు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈఈ ని కోరిన ఎమ్మెల్యే

## నియోజకవర్గ సమస్యలు పరిష్కారం కోరుతూ అధికారుల వెంటపడ్డ ఎమ్మెల్యే

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం మే 20



చిరకాలంగా పెండింగ్ లో ఉన్న నాగలాపురం – చిన్నపాండూరు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కలెక్టర్ వెంకటేశ్వర్లు కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి లోని జిల్లా కలెక్టర్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారుల వెంటపడి సత్యవేడు నియోజకవర్గ సమస్యల పరిష్కరించాలని కోరారు.

నాగలాపురం – చిన్నపాండూరు రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో అధ్వాన స్థితికి చేరుకుందని, ఈ రోడ్డు ను ఆనుకొని ఉన్న దాదాపు 50 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే, కలెక్టర్ కు వివరించారు.అక్కడ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు ఛాంబర్ లకు వెళ్లి నియోజకవర్గంలోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం జిల్లా సి హెచ్ ఓ ను కలుసుకొని సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైద్యుల కొరతను తీర్చాలని, అయితే ఉన్న వైద్యులను బదిలీ చేయడం ఏంటని ఎమ్మెల్యే ప్రశ్నించారు.సత్యవేడుతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు సరిపడా వైద్యులను తక్షణం నియమించాలని డి సి హెచ్ ఓ ను ఎమ్మెల్యే కోరారు. అక్కడ నుండి జిల్లా రోడ్లు భవనాల శాఖ కార్యాలయానికి చేరుకొని ఈఈ మధుసూదన్ ను కలిసి సత్యవేడు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖకు చెందిన పెండింగ్ రోడ్లు, వంతెనలు నిర్మించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగలాపురం – చిన్న పాండూరు రోడ్డు, దాసుకుప్పం బైపాస్ రోడ్డు, బి.ఎన్ కండ్రిగ – సూల్లూరు పేట రోడ్డు, వినోభా నగర్ రోడ్డు తో పాటు మరిన్ని రోడ్లు, వంతెనల నిర్మాణాలు నియోజకవర్గంలో పెండింగ్ లో ఉందని ఈఈ కి వివరించారు.పై రోడ్లు, వంతెనలన్నీ అధ్వాన స్థితికి చేరుకుందని, ఈ సమస్యను ఇప్పటికే రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు.రోడ్లు అధ్వానంగా ఉండడం వల్ల ప్రజలు ప్రయాణించడానికి నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.స్పందించి పెండింగ్ రోడ్లన్నీ పనులు చేపట్టి పూర్తి చేసి, ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్యే కోరారు.అలాగే వి.ఆర్ కండ్రిగ – టీ పీ కోట రోడ్డు ను ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.తన వినతులకు జిల్లా కలెక్టర్ సహా అన్నీ శాఖలకు చెందిన అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.

# మున్సిపాలిటీని అభివృద్ధి చేయుటయే ముఖ్యోద్దేశ్యం





## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం మే 20

కనిగిరి మున్సిపాలిటీలోని ఇరువైపుల రోడ్లను విస్తరణ చేసి అభివృద్ధి చేయుటయే ముఖ్యోద్దేశ్యమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.మంగళవారం కనిగిరి మున్సిపల్ అధికారులు కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ నుండి ఆర్టీసీ డిపో వరకు ఇరువైపులా సైడ్ కాలువలపై ఉన్న స్లాబును జేసీబి సహాయంతో తొలగించి రోడ్లను విస్తరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలు మేరకు కనిగిరి పట్టణంలోని రోడ్లకు ఇరువైపులా ఉన్న సైడ్ కాలువలు పై ఉన్న స్లాబును జేసీబి సహాయంతో తొలగించి రోడ్లను విస్తరణ చేసి ప్రజల సౌకర్యార్థమై అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు.పుర ప్రజలందరూ కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మాధవరావు వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం టంగుటూరి ప్రకాశం... మున్సిపల్ చైర్మన్ గఫార్



## కనిగిరి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రకాశం పంతులు వర్ధంతి

కనిగిరి స్వర్ణ సాగరం మే 20

స్వాతంత్ర్యం సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు జీవితం యువతకు ఆదర్శం అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.మంగళవారం జరిగిన టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశభక్తి ,నిజాయితీ కలిగిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని మున్సిపల్ చైర్మన్ గఫార్ అన్నారు, తన జీవితం ప్రజల కోసమే పనిచేసిన ప్రకాశం పంతులు అని ఆయన కొనియాడారు, ప్రకాశం పంతులు వంటి త్యాగనిరతులు జీవితాలు యువతకు తెలియజేయాల్సిన బాధ్యత అందరి పై ఉందని కనిగిరి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి రమణారెడ్డి కనిగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మనోహర్ రావు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఐవి నారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం అన్నారు, ఈ కార్యక్రమంలో కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు కనిగిరి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగరాజు సాయి మనోజ్, బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు ధూళిపాళ్ల వీరభద్రరావు, ఏపీఎన్జీవో అసోసియేషన్ నాయకులు సింగంపల్లి రాంప్రసాద్, షేక్ హజరత్ ఆలీ, బ్రాహ్మణ సంఘం నాయకులు పావని మురళి, పావని రవి, వేమూరి రామశాస్త్రి, సాధు చలపతిరావు, మతుకు మల్లీ మనోహర్, భాస్కర్ , సురభి పవన్, ధూళిపాళ్ల రమణమూర్తి, హనుమంతరావు, చక్కెలం మురళి, సూరపరాజు తులసి, శ్యామ్, దళిత హక్కుల వేదిక అధ్యక్షులు గోన దానయ్య, ప్రజా హక్కుల వేదిక బత్తుల సునీల్, బొగ్గరపు శ్రీనివాసులు, సురభి సురేష్, వికలాంగుల హక్కుల వేదిక పట్టణ అధ్యక్షుడు నరపరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# శ్రీశ్రీశ్రీ నడివీధి గంగమ్మ తల్లి జాతర తిరునాళ్ల ఉత్సవాలు





రేణుగుంట స్వర్ణ సాగరం మే 20

రేణిగుంట తారకరామ నగర్ నేతాజీ కాలనీ ఈరోజు శ్రీశ్రీశ్రీ నడివీధి గంగమ్మ తల్లి జాతర రంగ రంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో అమిలిపోసి, పొంగళ్ళు, అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్తలు కన్నయ్య, దొరస్వామి, వారి మాటల్లో ప్రతి సంవత్సరము లాగానే ఈ సంవత్సరము కూడా అమ్మవారి జాతర మహోత్సవాలు రంగ రంగ వైభవంగా జరిగాయి, ముందుగా ఈరోజు అమ్మవారికి అభిషేకాలు, అనంతరం ప్రత్యేక అలంకరణతో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు జరిగాయి, ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పొంగలు సమర్పించి ముక్కులు తీర్చుకుంటున్నారని చెప్పారు, ఈరోజు సాయంకాలం అమ్మవారి ఊరేగింపు నేతాజీ కాలనీ వీధులలో అమ్మవారిని ఊరేగించారు అనంతరం గ్రామ ప్రజలు తండోపు తండాలుగా విచ్చేసి అమ్మవారికి అమిల్లు పోసి కాయ కర్పూరముతో, పొంగలితో సమర్పించి ముక్కులు చెల్లించుకుంటున్నారని చెప్పారు, ఈ సంవత్సరము వర్షాలు బాగాపడి, పంటలు బాగా పండి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, వర్ధిల్లాలని అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరికీ చల్లగా చూడాలని కోరుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ ధర్మకర్తలు కన్నయ్య, దొరస్వామి, ఆలయ కమిటీ సభ్యులు, మరియు భక్త బృందం, ఆర్కే రామకృష్ణ నాయుడు, మోహన్, రాజా, పట్టాభి, కుమార్, కానిపాకం మధు, సూరి, హరి, రాజేంద్ర నాయుడు, ఏలుమలై, మట్టంపల్లి హరి,అభి, మహేష్, పరుశురాం, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఒకప్పుడు కూరగాయలు అమ్మాడు..
# ఇప్పుడు స్టార్ యాక్టర్

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది నటులు తమ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. వీరిలో చాలా మంది బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన వారే. తమ స్వయం కృషితో సినిమా ఇండడస్ట్రీలో స్టార్స్ గా వెలుగొందిన వారే. ఈ ప్రముఖ నటుడు కూడా సరిగ్గా ఇదే కోవకు చెందుతాడు. ఈ నటుడు ఒకప్పుడు వాచ్‌మెన్‌గా పని చేశాడు. కెమిస్ట్‌గా పనిచేశాడు. కూరగాయలు అమ్మాడు.. ఇలా ఎన్నో రకాల పనులు చేశాడు. అదే సమయంలో సినిమా ఆడిషన్స్ కు హాజరయ్యాడు. మొదట అన్నింటా తిరస్కరణలే. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నించాడు. మొదట చిన్న చిన్న సినిమాల్లో అవకాశం వచ్చింది. ఎలాంటి మొహమాటం లేకుండా అన్ని పాత్రలు చేసుకుంటూ వెళ్లిపోయాడు. ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ క్రమంగా స్టార్ నటుడిగా తనను తాను నిరూపించుకున్నాడు. ప్రస్తుతం బాలీవుడ్ లో ది మోస్ట్ ట్యాలెంటెడ్ అండ్ వెర్స టైల్ యాక్టర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఈ యాక్టర్ బాలీవుడ్ తో పాటు తెలుగు, తమిళ్ భాషల్లోనూ సినిమాలు చేస్తోన్నాడు. తన డిమాండ్, క్రేజ్ కు తగ్గట్టుగానే సినిమాకు కోట్లాది రూపాయలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడు. ప్రస్తుతం ఈ నటుడి ఆస్తి సుమారు రూ. 200 కోట్లకు పైగానే ఉంటోంది. ఇక రాజభవనం లాంటి ఇల్లు, లగ్జరీ కార్లు ఇలా తన పడిన కష్టానికి ఇప్పుడు లగ్జరీ లైఫ్ ను ఆస్వాదిస్తున్నాడీ స్టార్ యాక్టర్. అతను మరెవరో కాదు బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. ఆ మధ్యన విక్టరీ వెంకటేష్ నటించిన సైంధవ్ సినిమాలో విలన్ గా నటించాడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. అలాగే ఈ మధ్యన పలు దక్షిణాది సినిమాల్లోనూ మెరుస్తున్నాడు. ఇటీవల ఓ సందర్భంగా మాట్లాడిన నవాజుద్దీన్ తన సినిమా ప్రయాణం గురించి తన అనుభవాలను పంచుకున్నాడు. 'వడోదరలో ఒక నాటకం చూసినప్పుడు నాకు తొలిసారి నటనా అభిరుచి కలిగింది. 'మేము మా కుటుంబంతో కలిసి రాంలీలా నాటకం చూసే వాళ్లం. అదే నాకు నటనతో తొలి పరిచయం. నా స్నేహితుడు ఒకరు రామ్ పాత్ర పోషించాడు. వేదికపై అతన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. అప్పుడు రాముడి పాత్రలో నన్ను నేను ఊహించుకునేవాడిని' అని నవాజుద్దీన్ అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాడు. కాగా కళాశాల చదువు పూర్తి చేసిన తర్వాత, నవాజుద్దీన్ వడోదరలో కెమిస్ట్ గా పనిచేశాడు. అతను అక్కడ ఒక నాటకం కూడా చూశాడు. ఆ రాత్రి, నటుడు కావాలనే కల అతని మనసులో బలంగా నాటుకుంది.ఆ తరువాత, నవాజుద్దీన్ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో అడ్మిషన్ పొందాడు. దీంతో అతని ప్రయాణం ముంబై చేరుకుంది. ' నేను ముంబైకి వచ్చినప్పుడు, ప్రతిదీ ఎంత వేగంగా జరుగుతుందో చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ నగరం వేగానికి అలవాటు పడటానికి నాకు ఒక నెల సమయం పట్టింది. నేను ఈ వేగానికి ఎప్పటికీ అలవాటు పడలేనని అనుకున్నాను' అని అప్పటి అనుభవాలను గుర్తు తెచ్చుకున్నాడు నవాజుద్దీన్.






# విడుదల తేదీ ప్రకటించిన 'రానా నాయుడు' సీజన్ 2

టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ రానా కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ వెబ్ సిరీస్ రానా నాయుడు అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలయ్యి మంచి రికార్డు వ్యూస్ సాధించిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంకటేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. అయితే ఈ సిరీస్‌కు సీజన్ 2 రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 టీజర్‌ను కూడా విడుదల చేసింది నెట్‌ఫ్లిక్స్. అయితే ఇప్పుడు తాజాగా విడుదల అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ వెబ్ సిరీస్‌ను జూన్ 13న నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. కొత్త సీజన్‌లో విలన్‌గా బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ నటించబోతుండగా.. కరణ్ అన్షుమన్ దర్శకత్వం వహిస్తున్నాడు.



# 'వార్ 2' టీజర్‌కి సూపర్ రెస్పాన్స్

## అభిమానులకు ఎన్టీఆర్ కృతజ్ఞతలు

నేడు నందమూరి అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కావడంతో ఆయనకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఆయన నటిస్తున్న వార్ 2 నుంచి చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్ యూట్యూబ్‌తో పాటు ఇతర సోషల్ మీడియాలో దూసుకుపోతుంది. అయితే ఈ టీజర్‌కి వస్తున్న రెస్పాన్స్‌కి సంబంధించి తన అభిమానులకు జూనియర్ ఎన్టీఆర్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా ఒక నోట్ విడుదల చేశాడు. జూనియర్ ఎన్టీఆర్ తన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తన సినీ ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, ఎప్పుడూ అభిమానులే ముందుగా గుర్తుకొస్తారని ఆయన అన్నారు. "నాకు నిరంతరం తోడుగా ఉండి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నా ప్రియమైన అభిమానులకు ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. 'వార్ 2' టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించడం పట్ల జూనియర్ ఎన్టీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. "వార్ 2 టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఆగస్టు 14న మీరందరూ సినిమాను చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ఆయన తెలిపారు. అలాగే, తన శ్రేయోభిలాషులు, మీడియా, చిత్ర పరిశ్రమలోని సహోద్యోగులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. "నా శ్రేయోభిలాషులందరికీ, మీడియాకు, చిత్ర పరిశ్రమలోని నా సహోద్యోగులకు మీ హృదయపూర్వక శుభాకాంక్షలకు బిగ్ థాంక్యూ. ఎప్పటికీ కృతజ్ఞుడిని" అంటూ తన ప్రేమను తెలియజేశారు. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.



## సుమంత్ అనగనగా చిత్రానికి ప్రేక్షకులు ఫిదా..

# స్ట్రీమింగ్ మినిట్స్‌లో రికార్డ్ ఫీట్

టాలీవుడ్ యాక్టర్ సుమంత్ లీడ్ రోల్‌లో నటించిన ఈటీవీ విన్ ఒరిజినల్ చిత్రం అనగనగా సన్నీ సంజయ్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో సుమంత్ వ్యాస్ సార్‌గా నటించాడు. అనగనగా మే 15న ప్రేక్షకుల ముందుకొచ్చిందని తెలిసిందే. ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. నిజాయితీతో కూడిన స్టోరీ టెల్లింగ్, సుమంత్ ఇతర సహాయ నటీనటుల మధ్య సాగే భావోద్వేగపూరిత సన్నివేశాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కాగా ఈ చిత్రం అరుదైన మైల్‌స్టోన్‌ను చేరుకుంది. అనగనగా 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి సక్సెస్‌ఫుల్‌గా స్ట్రీమింగ్ అవుతోంది. కొత్తదనంతో కూడిన సినిమాలు చేసే విషయంలో ఎప్పుడూ ముందుండే సుమంత్ సరైన కథతో ప్రేక్షకుల ముందుకొచ్చి అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో కాజల్ చౌదరి హీరోయిన్‌గా నటించగా.. మాస్టర్ విహర్ష్, అవసరాల శ్రీనివాస్, అనుహాసన్, రాకేశ్ రాచకొండ ఇతర కీలక పాత్రల్లో నటించారు. చందు రవి సంగీతం అందించాడు.




# తీవ్రమైన గాయాలతో రాశి ఖన్నా..

హీరోయిన్ రాశి ఖన్నా స్వల్పంగా గాయపడ్డారు. అందుకు సంబంధించిన ఫోటోలను ఆమె షేర్ చేశారు. ఒక సినిమా షూటింగ్‌లో కథ డిమాండ్ మేరకు చాలా రిస్క్ ఉన్న యాక్షన్ సీన్స్‌లో ఆమె పాల్గొన్నారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా 'ది సబర్మతి రిపోర్ట్'తో మెప్పించిన ఆమె 'ఫర్జీ2' వెబ్ సిరీస్ చేస్తుంది. ఇందులో భాగంగానే ఆమెకు గాయాలు అయినట్లు సమాచారం. గాయాలతో ఉన్న ఫోటోలు షేర్ చేసిన రాశి ఖన్నా ఇలా చెప్పుకొచ్చింది. 'ఒక్కోసారి కథ డిమాండ్ చేస్తే గాయలను కూడా లెక్కచేయకూడదు. ఈ క్రమంలో మీ గాయాలు కూడా ఒక్కోసారి మీ శరీరం, మీ శ్వాస మీద ప్రభావం చూపవచ్చు.' అంటూ పోస్ట్ చేసింది. షూటింగ్‌లో చిన్నచిన్న గాయాలైనట్లు రాశి ఖన్నా తెలిపింది. కాగా.. రాశీ ఖన్నా దాదాపు ఒక దశాబ్దం పాటు అనేక తెలుగు, తమిళ స్టార్ హీరోల చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. 2013లో హిందీ చిత్రం మద్రాస్ కేఫ్‌తో అరంగేట్రం చేసిన ముద్దుగుమ్మ.. ఆ తర్వాత సౌత్ సినిమాల్లోకి ప్రవేశించింది. ఎందుకంటే ఆమెకు హిందీలో కలిసి రాకపోవడంతో సౌత్‌వైపు అడుగులేసింది. అయితే 2022లో రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్‌నెస్ అనే సైకలాజికల్ క్రైమ్ సిరీస్‌తో హిందీ పరిశ్రమలో రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రంలో అజయ్ దేవగన్‌తో కలిసి నటించింది. ప్రస్తుతం తెలుగులో తెలుసు కదా అనే చిత్రంలో కనిపించనుంది. ఇందులో సిద్ధు జొన్నలగడ్డ సరసన నటిస్తోంది. ఇందులో కేజీఎఫ్ భామ శ్రీనిధి శెట్టి కూడా హీరోయిన్‌గా చేయనుంది.